TS 24 0026809

# నేటి ప్రభాతదర్శిని

మా వార్త రేపటి వెలుగుకు నిదర్శనం | ఎడిటర్ : కనుకుల అనంతరెడ్డి | జాతీయ తెలుగు దినపత్రిక

www.netiprabhatadarshini.in 94932 72754

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 156 | శనివారం, జూన్ 27, 2026 | పేజీలు : 02 | వెల రూ. 1.00/-

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

నేటి ప్రభాతదర్శిని దినపత్రికలో...

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..


సంప్ర : 94932 72754

# 2047 నాటికి మాదకద్రవ్య రహిత భారత్ సాధనే లక్ష్యం

### కేంద్ర హోం మంత్రి అమిత్ షా

**అమరావతి,జూన్ 26 (నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి) :**

వచ్చే 2047 నాటికి మాదక ద్రవ్య రహిత భారత్ (డ్రగ్స్ ఫ్రీ భారత్)సాధనే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపు నిచ్చారు.శు క్రవారం ఆయన ఢిల్లీ నుండి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు,పోలీసు ఉన్నతాధికారులు,నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో తదితర విభాగాల అధికారులతో నార్కో కోఆర్డినేషన్ పై వీడియో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అమిత్ షా మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడి పిలుపు మేరకు 2047 నాటికి డ్రగ్స్ రహిత భారత్ సాధనే లక్ష్యంగా పని చేయాలని ఇందుకు సాంకేతికత సాయంతో పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని రాష్ట్రాలకు సూచించారు.ముఖ్యంగా మాదక ద్రవ్యాలు సరఫరా,విక్రయం చేసే వారిపై కఠినంగా మరియు జీరో టోలరెన్స్ గా వ్యవహరించాలని స్పష్టం చేశారు.ఇందుకు సంబంధించిన హాట్ స్పాట్లను గుర్తించి కట్టుదిట్టమైన నిఘా ఉంచి కింగ్ పిన్ లను పెట్టుకోవడంతో పాటు వారికి సకాలంలో శిక్షపడేలా చూడాలన్నారు.ప్రత్యేక రోడ్డు మ్యాప్ ను రూపొందించుకోవడంతో పాటు కమ్యునిటీ పోలీసింగ్ ను మరింత పెంపొందించుకోవాలని కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాష్ట్రాలకు స్పష్టం చేశారు.అదే విధంగా మాదక ద్రవ్యాల సేవనం, సరఫరా, విక్రయాల వల్ల కలిగే అనర్ధాలు గురించి ప్రజల్లో విస్తృత అవగాహన కలిగించాలని చెప్పారు.విజయవాడ సిఎస్ క్యాంపు కార్యాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి.సాయి ప్రసాద్ వీడియో సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎపిలో ఇంఉఒఇ (ఇశ్రీతిబివ ంనిబితి- ఔజీతీఇనీబితిఇబ ఉతీనీబీజూ టనీతీ ఒజీలి ఇనిటనీతీఇవవఎవనిబి)పోలీసు విభాగం ప్రత్యేక రాష్ట్ర



స్థాయి మాదకద్రవ్య వ్యతిరేక దళం సమర్ధవంతంగా పనిచేస్తోందని చెప్పారు.ఒకప్పుడు ఆంధ్ర-ఒడిశా సరిహద్దు గంజాయి ప్రాంతంగా పేరుపొందిన ఆంధ్రప్రదేశ్ నేడు మాదకద్రవ్యాల నియంత్రణ అమలులో జాతీయ స్థాయిలో ఒక ఆదర్శప్రాయమైన ప్రమాణంగా నిలిచిందని అన్నారు. రైల్వే నెట్‌వర్క్ ద్వారా రాష్ట్రాల మధ్య జరిగే మాదకద్రవ్యాల రవాణాను అడ్డుకోవడానికి ప్రతి జిల్లాలో వారానికి మూడుసార్లు స్థానిక పోలీసులు,జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్,ఈగల్ మరియు శునక దళాలను సంయుక్తంగా మోహరించి పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు.ఈగల్ మంగళగిరిలోని ప్రధాన కార్యాలయంలో ఒక ప్రత్యేకమైన, సురక్షితమైన డేటా సెంటర్‌ను నిర్వహించడంతో పాటు రాష్ట్ర మాదకద్రవ్యాల నిరోధక వ్యవస్థకు కేంద్రీకృత నిఘా కేంద్రంగా పని చేస్తోందని తెలిపారు.ఈవీడియో సమావేశంలో ఈగల్ చీఫ్ ఐజిపి ఆకె రవికృష్ణ,ఈగల్ ఎస్పి ఆపరేషన్స్ కెయం. మహేశ్వర రాజు, విశాఖపట్నం ఎన్సిబి ఎస్పి జెడి పంకజ్,ఎన్సిబి డిఎస్పి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ పాల్గొన్న లో సూర దేవరాజు బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు

**సిరిసిల్ల జూన్ 26 (నేటి ప్రభాత దర్శిని)**

సిరిసిల్ల పట్టణం విలీన గ్రామం 12 వార్డు చంద్రంపేటలో కత్తెరపాక సౌందర్య భర్త సంతోష యొక్క ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ చేశారు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు గారి చేతుల మీదుగా భూమి పూజ చేశారు తర్వాత బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సూర దేవరాజు మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో పట్టణ కేంద్రంలో గ్రామాలలో ఇండ్లు లేని వారు ఉండకూడదని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని వారి గౌరవాన్ని కాపాడుతుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేదలకు సన్న బియ్యం 200 యూనిట్ కరెంట్ కరెంట్ బిల్లు ఉచితంగా రాష్ట్ర ప్రజల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం మరెన్నో కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుడిసెట్టి బాలరాజు శ్రీనివాసు మరియు అబ్బ గోని లచ్చయ్య కొలకాని దశరథం బాబు మహేష్ పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులు తమ పని తీరును మార్చుకోవాలి-అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్





### మున్సిపల్ కార్పొరేషన్ విభాగ అధిపతులతో అర్బన్ ఎమ్మెల్యే సమావేశం

**నేటి ప్రభాత దర్శిని ప్రతినిధి నిజామాబాద్ జూన్ 27:**

నిజామాబాద్ నగర మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్ని విభాగాల అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా స్పష్టం చేశారు, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన ఇంజనీరింగ్ శానిటేషన్ మరియు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మున్సిపల్ కార్పొరేషన్ నందలి ఆయా విభాగాల అధికారులతో నగర అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు సిబ్బంది ఏమాత్రం అలసత్వం వహించిన కూడా తాను ఊరుకునేది లేదని అన్నారు ప్రధానంగా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి నిజామాబాద్ నగరంలో చేపట్టవలసిన ఆయా పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని అర్బన్ ఎమ్మెల్యే అధికారులకు సూచించారు నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కి సంబంధించిన టౌన్ ప్లానింగ్ విభాగం విషయంలో అనేక ఫిర్యాదులు తన దృష్టికి వచ్చాయని అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు మరియు అదేవిధంగా నిజామాబాద్ నగరంలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలపై కొరడా జూలిపించాలని చెప్పారు, ఇంకా ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ కొందరు మున్సిపల్ శాఖల సిబ్బంది అలసత్వంతో పనిచేస్తున్నారని అటువంటివారు తమ తీరును వెంటనే మార్చుకోవాలని అదేవిధంగా ఇంజనీరింగ్ అధికారులు కూడా నగరంలో కొనసాగుతున్న పనులతో పాటు స్ట్రీట్ లైట్లు పచ్చదనంపై దృష్టి సాగించాలని అన్నారు అలాగే ప్రస్తుతం కొనసాగుతున్న పనులు తొందరగా పూర్తి చేయాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అర్బన్ ఎమ్మెల్యే అన్నారు. కాగా రాబోవు వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకొని శానిటేషన్ విభాగం అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే సూచించారు అదేవిధంగా నిజాంబాద్ నగరంలోని పలు డివిజన్లో డ్రైనేజీ వ్యవస్థ పై చెత్త సేకరణ పై తనకు అనేక ఫిర్యాదులు అందుతున్నాయని అర్బన్ ఎమ్మెల్యే తెలిపారు అదేవిధంగా లోతట్టు ప్రాంతాల్లో ఇంకా పెద్ద డ్రైనేజీల్లో అవసరమైతే జెసిబిలు వినియోగించాలని అన్నారు గతంలో జరిగిన నష్టాలను దృష్టిలో పెట్టుకొని పని చేయాలని అర్బన్ ఎమ్మెల్యే ఈ సందర్భంగా అధికారులకు హితవు పలికారు మరియు మరో నెల రోజుల్లో మళ్ళీ అన్ని విభాగాలతో తాను ఇదేవిధంగా సమావేశం నిర్వహిస్తానని అర్బన్ ఎమ్మెల్యే పేర్కొన్నారు, ఈ సందర్భంగా జరిగిన మున్సిపల్ అధికారుల సమావేశంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ దిలీప్ కుమార్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ మరియు మున్సిపల్ కార్పొరేషన్ లోని ఆయా విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# ఖానాపూర్‌లో గ్రామసభ కార్యక్రమం నిర్వహణ

**ఖానాపూర్ టౌన్, జూన్ 26 (నేటి ప్రభాత దర్శిని):**


ఖానాపూర్ మున్సిపల్ పట్టణంలోని 6వ వార్డు ప్రెస్ క్లబ్‌లో శు క్రవారం ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షోయబ్ హుసేన్ పాల్గొని కార్యక్రమాన్ని సమీక్షించారు. అలాగే బీఎల్ఓ వరలక్ష్మి, బీఎల్ఏ నసీర్ అహ్మద్, మెహరజ్ ఉద్దిన్, అర్షద్ అహ్మద్ ఖాన్, మంత్ర రాజాం దేవేందర్, వాహబ్, కృష్ణ, సజ్జాద్ అలీ, రాము తదితరులు హాజరయ్యారు. గ్రామసభలో స్థానిక అంశాలు, ప్రజలకు సంబంధించిన పలు విషయాలపై చర్చించి, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# సీఆర్ పాటిల్‌తో సీఎం ఏం మాట్లాడారో ప్రజలకు చెప్పాలి

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

హైదరాబాద్, జూన్26 : భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ ప్రస్తావించిన ప్రాజెక్టులపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, తుంగభద్ర అంశంపై ప్రభుత్వం పూర్తి వివరాలు వెల్లడించాలని అన్నారు. తెలంగాణకు ఆ రెండు ప్రాజెక్టుల నుంచి 15.9 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉండగా, కేవలం 5 టీఎంసీలే చూపిస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్ర ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణకు రావాల్సిన వాటా కంటే తక్కువకు అంగీకరించారని పేర్కొన్నారు. అలాగే ఎస్ఐఆర్‌పై ఓవైసీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, భాజపా ఐడీ కార్డు మాత్రమే కాదు, పాస్‌పోర్ట్ వంటి గుర్తింపు పత్రాల చెల్లుబాటుపై ఆయన చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు.

# భరత్ నగర్‌లో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ



**నేటి ప్రభాతదర్శిని తంగళ్లపల్లి, జూన్ 26:**

తంగళ్లపల్లి మండలంలోని భరత్ నగర్ గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిట్యాల దేవేంద్ర, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మునిగెల రాజు, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల తిరుపతి, యూత్ నాయకులు చిట్యాల భాను, గ్రామశాఖ అధ్యక్షులు నాగరాజు, నరేష్, శిరీష పాల్గొని లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ప్రొసీడింగ్స్ అందుకున్న లబ్ధిదారులు పిట్ల శ్వేత, చిట్యాల రేణుక, దోగ్గల వజ్రవ్వ ఈ సందర్భంగా మాట్లాడుతూ, తమకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేకే మహేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**జూన్ 28న పోలియో బూత్ డే 0-5 ఏళ్ల చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించాలి**

**నేటి ప్రభాతదర్శిని పెద్దపల్లి, జూన్-26:**



పెద్దపల్లి జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించి,కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న 'బూత్ డే' నిర్వహిస్తున్నట్లు, ఆ తర్వాత 29, 30 తేదీలలో ఇంటింటి సర్వే చేపడుతున్నట్లు జిల్లా వ్యాప్తంగా 62,902 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, పోలియో చుక్కల పంపిణీ కోసం జిల్లాలో 381 బూత్‌లు, 25 మొబైల్ టీమ్స్, 24 ట్రాన్సిట్ పాయింట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని ప్రతి కుటుంబాన్ని సందర్శించి చిన్న పిల్లల వివరాలను సేకరించాలని, ?ముఖ్యంగా వలస కూలీలు, ఇటుక బట్టీలు, నిర్మాణ రంగంలో పనిచేసే వారి పిల్లలు ఈ కార్యక్రమానికి దూరంగా ఉండే అవకాశం ఉన్నందున, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. రైల్వే స్టేషన్లు, బస్ స్టాండ్ల వంటి రద్దీ ప్రదేశాలలో ట్రాన్సిట్ పాయింట్ల ద్వారా ప్రయాణికులకు కూడా సేవలందించాలని, ?ఈ ప్రక్రియలో వైద్య ఆరోగ్య శాఖతో పాటు విద్యా, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారుల సమన్వయం తప్పనిసరి అని, ఏ ఒక్క చిన్నారి కూడా పోలియో చుక్కలు వేయించుకోకుండా మిగిలిపోకూడదని,అధికారులు తమ బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సమాచార హక్కు చట్టంతోనే సామాజిక న్యాయం

**సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు తాళ్ళ కరుణాకర్ ముదిరాజ్**

**నేటి ప్రభాతదర్శిని సిద్దిపేట జిల్లా**



సామాజిక న్యాయం కేవలం సమాచార హక్కు చట్టంతోనే సాధ్యమని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర యూత్ అధ్యక్షులు తాళ్ళ కరుణాకర్ ముదిరాజ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం అందించే ఉపకార వేతనాలు పాఠశాలలకు ఇతర ప్రభుత్వ శాఖల్లో ప్రజలకు కల్పించిన సదుపాయాలు, వీటన్నంటి గురించి ప్రజలకు అవగాహన ఉండాలన్నారు. ప్రభుత్వ నిధులు, వాటి వినియోగం, ప్రభుత్వ అధికారుల పనితీరుపై ప్రజలు అవగాహన పొందేందుకు సమాచార హక్కు పరిరక్షణ కమిటీ అవసరమని చెప్పారు. ప్రతి పౌరునికి, భారత్ వంటి అనేక ప్రజాస్వామిక దేశాల్లో సమాచార హక్కు స్పష్టమైనదారునిపై చర్యలను ప్రాథమిక హక్కుల్లో భాగంగా అత్యంత విలువైన మానవ హక్కుగా గుర్తించారన్నారు. ఈ హక్కు ప్రభుత్వం నుంచి జవాబుదారీతనాన్ని పెంపొందించి త్వరగా ప్రభుత్వ యంత్రాంగం తన పనితీరును మెరుగు పరుచుకోవడానికి ప్రభుత్వం, అధికార కార్యకలపాలలో పారదర్శకత పాటించటనికి కృషి చేయవచ్చన్నారు. సమాచార హక్కు దరఖాసు కునే అధికారం సమాచార కమిషనకు లేదని న్యూఢిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. చట్టంలో పేర్కొన్న విధంగా అందరికీ సమ న్యాయం జరగాలని, అప్పుడే అన్ని వర్గాల వారు సంతోషంగా ఉంటారన్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా ముందుకు..





















**యువత, విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి**

**తమ భవిష్యత్ ప్రణాళిక వైపు పయనించాలి**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఈగల్ ఫోర్స్ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల కేంద్రంలో కార్యక్రమం**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ**

**ఆలోచింపజేసిన విద్యార్థుల ప్రదర్శనలు**

**డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ**

**నేటి ప్రభాతదర్శిని రాజన్న సిరిసిల్ల, జూన్ -26**

డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈగల్ ఫోర్స్ ఆద్వర్యంలో మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై జిల్లావ్యాప్తంగా వివిధ విద్యాలయాల్లో వారం రోజులుగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈగల్ ఫోర్స్ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో కార్యక్రమాన్ని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు ఎస్పీ చంద్రయ్యతో కలిసి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా నుంచి పద్మనాయక కల్యాణ మండపం వరకు నిర్వహించారు. అనంతరం మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు, నష్టాలపై స్కూల్ విద్యార్థులు, సిరిసిల్ల నర్సింగ్ కళాశాల విద్యార్థుల ప్రదర్శనలు అందరినీ ఆలోచింపజేశాయి. డ్రగ్స్ కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. వివిధ స్టాళ్లను అతిథులు పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లల భద్రత.. డ్రగ్స్ కు అడ్డుకట్ట సే నో టూ డ్రగ్స్.. సే ఎస్ టూ లైఫ్ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటన చేశారని గుర్తు చేశారు ఇందులో భాగంగా డ్రగ్స్ ను నిర్మూలించేందుకు రాష్ట్రంలో ఈగల్ ఫోర్స్ ఏర్పాటు చేసి విస్తృతంగా దాడులు చేస్తుందని తెలిపారు. యువత, విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. యువత సన్మార్గంలో వెళ్లేలా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. యువత, విద్యార్థులు మత్తు పదార్థాల బాట ను వీడండి.. మైదానం బాట పట్టండి అని సీఎం పిలుపు నిచ్చారని గుర్తు చేశారు. యువత సన్మార్గంలో నడవాలని పిలుపు నిచ్చారు. ఈగల్ ఫోర్స్ ఆద్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ పై దాడులు, డ్రగ్స్ కు వ్యతిరేకంగా ర్యాలీలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వివరించారు. పోలీస్ శాఖ శాంతి భద్రతల తో పాటు పోలీసులు రోడ్డు భద్రతా చర్యలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారని, హెల్మెట్ ధరించాలని కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్ట్ పెట్టుకోవాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని, సామాజిక బాధ్యతగా డ్రగ్స్ వ్యతిరేక చర్యలు తీసుకుంటున్నారని అభినందించారు. యువత, విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించేలా ఒలింపిక్స్ లో పతకాలు సాధించేలా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ యూనివర్సిటీ తీసుకువచ్చారని తెలిపారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశారని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో సీఎం కప్ పేరిట జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆధ్వర్యంలో వివిధ ఆటల పోటీలు నిర్వహించి నైపుణ్యం ఉన్న క్రీడాకారులు వెలుగులోకి వచ్చేలా కృషి చేశారని అభినందించారు. యువత, విద్యార్థులు ఏదో ఒక హాబీ తో ఉండాలని సూచించారు.

**డ్రగ్స్ రహిత జిల్లా కోసం కార్యాచరణ**

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. యువత, విద్యార్థులు తమకు నచ్చిన అంశాల్లో రాణించాలని పేర్కొన్నారు. అందరికీ శారీరక, మానసిక ఆరోగ్యం చాలా అవసరమని వివరించారు. దేశంలో యువత ఎక్కువగా ఉన్నారని తెలిపారు. వారు అందరూ దేశ నిర్మాణంలో భాగస్వామ్యులు కావాలని పిలుపు నిచ్చారు. డ్రగ్స్ కు బానిస కావద్దని పేర్కొన్నారు. యువత, విద్యార్థులు ఖాళీగా ఉండవద్దని, తమకు నచ్చిన అంశాల్లో సమయం కేటాయించాలని సూచించారు. విద్యార్థులు చదువులో.. యువత తాము ఎంచుకున్న రంగం లేదా ఉద్యోగంలో ఉండాలని సూచించారు. ఎవరైనా మానసికంగా ఇబ్బంది పడితే సైకాలజిస్ట్ ను సంప్రదించాలని తెలిపారు. డ్రగ్స్ కు బానిస అయిన వారిని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో ఏర్పాటు చేసిన డీ అడిక్షన్ కౌన్సెలింగ్ కేంద్రం కు తరలించాలని సూచించారు. డ్రగ్స్ వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా డ్రగ్స్ తీసుకున్నట్లు దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విద్యార్థులు యువత తమ అనుకున్న లక్ష్యాలు సాధించాలని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లాలోని అన్ని విద్యాలయాలు, అన్ని గ్రామాలు మున్సిపాలిటీలు డ్రగ్స్ రహితం కావాలని పేర్కొన్నారు. ఆ దిశగా పక్కా కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈగల్ ఫోర్స్ టోల్ ఫ్రీ నంబర్ 1908, కంట్రోల్ రూం నంబర్ 8712671111, 112 నంబర్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీధర్ బాబు, డీఎస్పీలు నాగేంద్రచారి, శ్రీనివాసులు, ఎస్ బీ డీఎస్ పీ వెంకటేశ్వర్లు, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ మహేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.